# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం
21.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


# మసి ఎవరికి?

## •మీతోనే సింగరేణి నాశనం..కాదు మీవల్లే..

## •నైనీ బొగ్గు బ్లాకులపై ముదురుతున్న లొల్లి

రాష్ట్ర మంత్రులది
వాటాల పంచాయితీ

నైని టెండర్ల వివాదానికి
ఇదే అసలైన కారణం

సర్కారు పెద్దల ఒత్తిడితోనే
సైట్ విజిట్ నిబంధన:
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

గనుల శాఖ మంత్రి నువ్వే కదా
విచారణకు ఆదేశించు :
మహేశ్ కుమార్ గౌడ్

సింగరేణిలో కాంగ్రెస్ భారీ దోపిడీ

తేలుకుట్టిన దొంగల్లా మంత్రులు..

ఒకో మంత్రి ఒకో దేశం పరార్

రేవంతే అసలు దోషి.. సిట్టింగ్ జడ్జితో
విచారణ జరపాల్సిందే : కేటీఆర్


➤వివరాలు
..13లో....




సింగరేణి నైని కోల్‌బ్లాక్ టెండర్ల వ్యవహారంపై పార్టీల మధ్య ఆరోపణలు తారాస్థాయికి చేరుకున్నాయి.తప్పు మీదంటే మీదని విమర్శలు చేసుకుంటున్నాయి.సింగరేణి నాశనానికి కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించగా.. నువ్వేకదా.. బొగ్గు మంత్రివి విచారించండని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌కుమార్ కిషన్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు.అసలు ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డే దోషి సిట్టింగు జడ్జితో విచారణ చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# మున్సిపోల్స్‌కు సిద్ధం

# 27న షెడ్యూల్?

మున్సిపల్ ఎన్నికలకు
చకచకా ఏర్పాట్లు

మున్సిపల్ కమిషనర్ల
బదిలీ

డివిజన్ల వారీగా ఫొటో
ఓటరు జాబితా,
బ్యాలెట్ బ్యాక్సుల సిద్ధం

సిబ్బందికి శిక్షణ

116 మున్సిపాలిటీలు,
ఏడు కార్పొరేషన్ల
పరిధిలో ఎన్నికల
నిర్వహణ



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం చకచకా ఏర్పాట్లు చేస్తున్నది. ఈ నెల 24 లేదా 27వ తేదీన ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ ఒకేసారి జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఎస్ఈసీ కమిషనర్ రాణికుముదిని రోజు రెండు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్‌లు ఈ నెల 23వ తేదీతో ముగియనున్నాయి.

# ఆరంభం అదుర్స్

## తొలి టీ20లో
## భారత్ ఘనవిజయం
## అభిషేక్ సుడిగాలి ఇన్నింగ్స్
## రింకూ మెరుపులు



**నాగ్‌పూర్:** స్వదేశంలో న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ను కోల్పోయిన భారత జట్టు.. బుధవారం నుంచి ఆరంభమైన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఘనవిజయంతో ప్రారంభించింది. పరుగుల వరద పారిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియాదే పైచేయి అయింది. ఇరుజట్ల మధ్య నాగ్‌పూర్ వేదికగా జరిగిన మొదటి టీ20లో సూర్య సేన.. 48 పరుగుల తేడాతో కివీస్‌ను చిత్తుచేసి సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సాధించింది. ఆతిథ్య జట్టు నిర్దేశించిన 239 పరుగుల రికార్డు ఛేదనలో న్యూజిలాండ్.. 20 ఓవర్లకు 190/7కే పరిమితమైంది.ఛేదనలో గ్లెన్ ఫిలిప్స్ (40 బంతుల్లో 78, 4 ఫోర్లు, 6 సిక్సులు), మార్క్ చాప్‌మన్ (24 బంతుల్లో 39, 4 ఫోర్లు, 2 సిక్సులు) పోరాడారు. మ్యాచ్‌లో మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్‌ఇండియా.. అభిషేక్ శర్మ (35 బంతుల్లో 84, 5 ఫోర్లు, 8 సిక్సులు) వీర విహారా నికి తోడు ఆఖర్లో రింకూ సింగ్ (20 బంతుల్లో 44 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్సులు) మెరుపులతో ఆ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 238 రన్స్ చేసింది. అభిషేక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది. ఇరుజట్ల మధ్య రెండో టీ20 ఈనెల 23న రాయ్‌పూర్‌లో జరుగుతుంది.

## రామకృష్ణాపూర్ పట్టణ నూతన ఎస్సై

# పదవీ బాధ్యతలు స్వీకరణ




వాస్తవం : రామకృష్ణాపూర్ టౌన్

రామగుండం కమిషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా జె. శ్రీధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతల స్వీకారం అనంతరం ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని,నేర నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యల కోసం ఎప్పుడైనా స్టేషన్‌కు రావచ్చని హామీ ఇచ్చారు.

## ఉప్పల ట్రస్టు

# ఉప్పల వెంకటేష్ సేవలు మరువలేనివి



వాస్తవం : మాడుగుల

మాడుగుల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో వింజమూరి ఈదమ్మ అకాల మరణం బాధాకరం.మరణ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబానికి తన వంతు సాయంగా 3000 రూపాయలు గ్రామ సర్పంచ్ కోరుకోరు తిరుపతయ్య ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో గోరటి తిరుపతయ్య,బిఆర్ఎస్ నాయకులు జెల్ల యాదయ్య,రమణంపల్లి శ్రీను,నల్లవెల్లి కుమార్, రమణంపల్లి వెంకటేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కళ్ళకల్‌లో సీఎం కప్ పోటీలను

# ప్రారంభించిన సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్



వాస్తవం : మనోహరాబాద్

గ్రామీణ ప్రాంతాలలో యువతను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను ది జైన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో బుధవారం కళ్ళకల్ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు వాలీబాల్ సర్వీస్ చేసి ప్రారంభించారు.మండల క్లస్టర్ పరిధిలోని కళ్ళకల్,ముప్పిరెడ్డిపల్లి,కొండాపూర్,కూచారం,జీడిపల్లి గ్రామాలకు చెందిన క్రీడాకారులు పోటీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు,రాజశేఖర్ రెడ్డి,ఇర్ఫాన్, ఆరిఫ్,కనిగిరి అనసూయ,క్రీడా ఉపాధ్యాయులు,అధికారులు,పంచాయతీ సెక్రటరీ ప్రియాంక,పాఠశాల ఉపాధ్యాయులు,నాయకులు నరేందర్ రెడ్డి,సర్విన్ గౌడ్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చీరల పంపిణీ

వాస్తవం : చెన్నూర్ ఆర్ సి




ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి... స్వయం సహాయక సంఘాల మహిళలు అభ్యున్నతి సాధించేలా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందన్నారు.కార్యక్రమంలో డీఆర్ డీ వో అధికారులు, స్వ యం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ అధి కారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు..వివేక్ సార్ కామెంట్స్..చెన్నూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాము స్వయం సహాయక సంఘాల మ హిళలు ఇంకా ఎక్కువ కష్టపడి ఉన్నతి సాధించాలి. మ హిళలు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుంది.చెన్నూరులో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఒక పెట్రోల్ బంక్ కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది చెన్నూరు మున్సి పాలిటీలో ఇంకా ఎక్కువ సహాయక సంఘాలలో మహిళలు జా యిన్ అవ్వాలి.చెన్నూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సి పాలిటీగా తీర్చి దిద్దుతానన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే

# మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

రాజ్యాధికార పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు

ఇమాంపురం యాదగిరి గౌడ్

వాస్తవం : మనోహరాబాద్



బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే మున్సిపల్,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఇమాంపురంయాదగిరి గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని,అది అమలు చేసిన తర్వాతే మున్సి పల్ ఎన్నికలకు వెళ్లాలని యాదగిరి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన త ర్వాత ఆ హామీని విస్మరించడం నమ్మకద్రోహానికి నిదర్శ నమని ఆయన తీవ్రంగా విమర్శించారు.బీసీలకు న్యా యం చేయకుండా ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.బీసీలు రాష్ట్ర జనాభాలో కీలక భాగమని, వారికి రాజకీయంగా సామాజికంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని యాదగిరి గౌడ్ అన్నారు.బీసీ రిజర్వేషన్ అంశాన్ని పక్కన పెట్టి మున్సిపల్ ఎన్నికలు నిర్వ హించాలని ప్రయత్నిస్తే తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున తీవ్ర ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం

**కవితను వేధించిన నేతలకు తగిన బుద్ధి చెప్తా**

**బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై దర్యాప్తు జరపాలి**

**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల చైతన్యం తమ లక్ష్యం**

**జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు.బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను వేధించిన ప్రతి ఒక్కరికీ తగిన బుద్ధి చెప్తామని, అలాగే ఇందుకు సహకరించిన నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను చైతన్యం చేస్తూ వారికి జరుగుతున్న అన్యాయాలను వివరిస్తామని తెలిపారు. చీకటి ఒప్పందాలతో ముందు కు వెళుతున్న కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలను కనుమరుగు చేయడమే తమ లక్ష్యం కాగా, త్వరలోనే పార్టీ స్థాపనతో సత్తా చాటుతామని చెప్పారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు దీటుగా జాగృతి ఎదుగుతున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు జరపాలని, అవినీతి సొమ్మును కక్కించాలని డిమాండ్ చేశారు.ప్రతి శాఖలో అవినీతి చోటు చేసుకోగా, ఒక్కొక్కటిగా బయటపడుతున్నప్పటికీ చీకటి ఒప్పందంతో బిఆర్ఎస్ నేతలను సీఎం రేవంత్ రెడ్డి కాపాడుతున్నట్లు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి లక్షల కోట్లను దారి మళ్లించగా, ఆ డబ్బుతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వివరించారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# బదిలీపై వచ్చారు - బాధ్యతలు చేపట్టారు

**మందమర్రి నూతన ఎస్సైగా జి.నరేష్**

**సీఐగా రమేష్ బాధ్యతల స్వీకరణ**

**వాస్తవం : మందమర్రి**



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి సాధారణ బదిలీల్లో భాగంగా ..మందమర్రి పట్టణ ఎస్సైగా నరేష్ సీఐగా రమేష్ అధికారికంగా బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై జి.నరేష్, సిఐ రమేష్ మాట్లాడుతూ..పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని,ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే..చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని,నిషేధిత గుట్కా,గంజాయి విక్రయాలను అరికడతామని,దానితోపాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన,ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా చట్టం అయితే వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడినట్లయితే ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే ..డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీస్ సహాయాన్ని పొందాలని, ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని తెలిపారు.పట్టణంలో అదేవిధంగా..రోడ్ యాక్సిడెంట్లను తమదైన పద్ధతిలో గత అనుభవాలను నెమరేసుకుంటూ నివారిస్తానని తెలిపారు. ప్రజలందరికీ శాంతియుత వాతావరణాన్ని కల్పించడమే మా ధ్యేయం అన్నారు.

# రాజన్న కోడెలను సంరక్షించాలి

**పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**అర్హతలు ఉన్న వారికే 103 జతల జీవాల పంపిణీ**

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి కోడెలను తీసుకువెళ్ళే రైతులు వాటిని సంరక్షించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. వ్యవసాయ భూమి ఉందా? ఇప్పటికే పశువులు ఉన్నాయా అని పలువురు రైతులను ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోడెల కోసం ప్రకటన జారీ చేశామని, ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. గత, ప్రస్తుత ఆన్లైన్ దరఖాస్తులు మొత్తం 238 ఉన్నాయని వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తరువాతే కోడెలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు తిప్పాపూర్ గోశాలలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వాటికి గడ్డి, దాణా అందజేస్తూ సంరక్షించాలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్‌లో సింగరేణి ఉద్యోగుల ప్రతిభ

**జైపూర్ : వాస్తవం**



కోల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో 15,16,17 తేదీలలో నిర్వహించిన ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్--2025-26 పోటీలు అనుబంధ సంస్థ వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్‌లో ఘనంగా జరిగాయి.ఈ పోటీలలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) నుంచి ఎంపికైన ఉద్యోగులు తమ కళా ప్రతిభతో సింగరేణి సంస్థకు జాతీయ స్థాయిలో గౌరవం తీసుకువచ్చారు. కర్ణాటక సంగీత విభాగంలో సీనియర్ అసిస్టెంట్ బి. శ్రీనిధి బంగారు పతకాన్ని సాధించగా,వేణుగానం విభాగంలో ఫోర్మెన్ (ఎలక్ట్రికల్) బి.రవీంద్ర కుమార స్వామి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడి సిహెచ్.చిరంజీవి, జీఎం ఎం. నరసింహ రావు, జీఎం (పీసీఎస్) (ఓ,ఎం) ఎం. మదన్ మోహన్ విజేతలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ మేరకు ఈడి చిరంజీవి మాట్లాడుతూ,శ్రీనిధి,రవీంద్ర కుమార స్వామి ప్రదర్శనలు భారతీయ లలిత కళల వైభవాన్ని ప్రతిబింబించాయని ప్రశంసించారు. పని ఒత్తిడిలోనూ తమ అభిరుచులను కొనసాగిస్తూ విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. లలిత కళలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ అధ్యక్షుడు పంతులా, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ, 1,800 మెగావాట్ల ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్,డీజీఎంలు శివప్రసాద్,కిరణ్ బాబు, స్వామిరాజు, ఎస్?వో వెంకటయ్య, ఎస్?ఈ బి. రాము, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**మూడో వార్డ్ నుండి**

# పోటీ చేసి హ్యాట్రిక్ సాధిస్తాం

**బిజెపి అభ్యర్థి పులుగు గోపి**

**వాస్తవం : అందోల్**



అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల లో భాగంగా పట్టణంలోని మూడో వార్డ్ నుండి పోటీ చేసి హ్యాట్రిక్ సాధిస్తామని ఆ వార్డ్ బిజెపి అభ్యర్థి పులుగు గోపాల్ రావు అన్నారు.గతంలో మునిసిపల్ ఎన్నికల్లో రెండు సార్లు గెలిచిన అనుభవం ఉన్నందున ఈసారి అదే నమ్మకంతో పోటీ చేసి గెలుస్తామన్నారు.ఆ అనుభవంతోనే వార్డులోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కారానికి పాటుపడతామని తెలిపారు.ఆ వాడు ఎసికి రిజర్వు కావడంతో తను పోటీకి సిద్ధమైనట్టు తెలిపారు.ఆ వార్డులో సగం టీఎన్జీవోస్ ఉన్నందున తన తండ్రి గారైన పూలుగు కిష్టయ్య ఆ వార్డువారికి సుపరిచితుడు కావడం తనకు అచ్చి వస్తుందని గోపి అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఎంతోమంది ఏన్జీవోలు ఫోన్లు చేసి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియపరిచారు. ఈసారి తనని గెలిపిస్తే మూడో వా ర్డును బొమ్మ రీలుగా తయారు చేస్తానని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన డీసీహెచ్ఓ



**వాస్తవం : మద్నూర్**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని కామారెడ్డి జిల్లా డిసిహెచ్ఓ విజయ భాస్కర్ బుధవారం రోజున సందర్శించారు.అనంతరం ఆయన సమస్యలపై ఆరా తీశారు.ప్రస్తుతం పురాతనమైన బిల్డింగ్ లో కొనసాగుతున్న మూడు శాఖలకు ఆల్టర్నేట్ షిఫ్ట్ కోసం ప్రయత్నాలు జరపాలని అధికారులకు సూచించారు. నూతన బిల్డింగు నిర్మాణం కోసం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. అదేవిధంగా ఆస్పత్రిలో వారం వారం జరుగుతున్న కుటుంబ నియంత్రణ గురించి రోగులతో డిసిహెచ్ స్వయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వైద్యులు సమయపాలన పాటించాలని సూచించారు, ఆసుపత్రికి కావలసిన మెడిసిన్ సౌకర్యాల గురించి సూపరింటెంట్ ఆనంద్ యాదవ్ అడిగి వివరాలు తెలుసుకున్నారు ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వ సహాయంతో పాటు తన వంతు కృషి చేస్తాన్ని హామీ ఇవ్వడం జరిగింది.




# అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట

**జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని**

**వాస్తవం : భూపాలపల్లి**



దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో 4వ స్థానంలో ఉన్నప్పటికీ,రోడ్డు ప్రమాదాల్లో మొదటి స్థానంలో ఉండటం ఆందోళనకరమని జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని అన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాలు గత 37 సంవత్సరాలుగా వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని పేర్కొన్నారు. అందుకే నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం మంజూరు నగర్?లోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం--2026 సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మీ ద్వారా తల్లిదండ్రులకు కూడా రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించాలని విద్యార్థులను సూచించారు. నడిచేటప్పుడు, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.మోటారు సైకిళ్ల ద్వారానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని,చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకొని మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. సక్రమంగా వెళ్లకపోవడం, అశ్రద్ధ, సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడవడం లేదా వాహనం నడపడం,జిగ్‌జాగ్‌గా వెళ్లడం,అతివేగం వంటి కారణాల వల్ల వాహనం నడిపే సమయంలో ధ్యాస లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్,కళాశాల ప్రిన్సిపాల్ రవి, ఏఎంవిఐలు శ్రీనివాస్, సుందర్ లాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**జేఎన్టీయుహెచ్ మంథని కళాశాలలో**

# కబడ్డీ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ



**వాస్తవం : రామగిరి**

జేఎన్టీయుహెచ్ కు అనుబంధంగా ఉన్న బీ-జోన్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ బ్రోచర్ ను బుధవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య.బులుసు విష్ణువర్ధన్ ఆవిష్కరించారు.ఈ నెల 25 నుండి 26 వరకు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ కు జేఎన్టీయుహెచ్ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులుపాల్గొంటారని,బయటి కళాశాలల జట్లకు భోజనం,వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంథని పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టర్ రాజు గౌడ్,కళాశాల పరిపాలన అధికారి సుమన్ రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి,సునీల్ కుమార్ గౌడ్,కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సారంపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**వాస్తవం : తంగళ్లపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం సారంపల్లి లో పలువురు లబ్ధిదారులకు రూ.2,32,500 రూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతి నిధులు.సీఎం సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండగా మారిందని పేర్కొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేల రాజు.ప్రజారోగ్య పరిరక్షణే ప్రజా ప్రభుత్వం తొలి ప్రాధాన్యమని..అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు అండనిస్తుందనీ వెల్లడి.పేదవాళ్లు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం చేయించుకునే వీలును రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కల్పించారన్న మునిగెల రాజు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను అందించామనీ వెల్లడి.సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల విభాగం అధ్యక్షుడు గుగిళ్ళ భారత్,ఉపసర్పంచ్ వంశీ,వార్డు మెంబర్ ఖాదర్,గడ్డమీది శ్రీనివాస్,హనీఫ్,జింకఆనందం,కుమారస్వామి,అభిషేక్,అంజయ్య,కిషన్,వినీష్,సంతోష్,కరుణాకర్,శ్రీనివాస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.









# హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించిన ఎస్సై

**వలిగొండ : వాస్తవం**

పట్టణ కేంద్రంలో ఎస్సై యుగంధర్ ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివరనే లక్ష్యంగా హెల్మెట్ దారణపై విస్తృత అవగాహన కల్పించారు పట్టణంలోని ప్రధాన రహదారులు చౌరస్తాలో ప్రత్యక్షంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ గురువారం నుండి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించని వారిని వెహికల్ తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో పెట్టి హెల్మెట్ తెచ్చుకున్న తర్వాతనే మీ వెహికల్ తీసుకెళ్లాలని లేదా చాలన్ రాస్తామని సూచించారు ఒక శిక్ష తప్పించుకునే సాధనం కాదని ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని స్పష్టం చేశారు ప్రతి సంవత్సరం జరిగే రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని వీటిలో ఎక్కువ శాతం హెల్మెట్ ధరించకపోవడమే కారణమని ఎస్సై తెలిపారు కేవలం చిన్న నిర్లక్ష్యం కూడా కుటుంబాలకు తీరని నష్టాన్నిమిగులుస్తుందని హెచ్చరించారు ముఖ్యంగా యువత హెల్మెట్ దారుణ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు ఈ సందర్భంగా ద్విచక్ర వాహనా దారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సరైన ప్రమాణాలతో కూడిన హెల్మెట్ ఎలా ఉండాలి దాన్ని ఎలా ధరించాలి అనే అంశాలను వివరించారు హెల్మెట్ సరిగ్గా బిగించకపోతే దాన్ని ప్రయోజనం పూర్తిగా జరిమానాలు విధించడుకే కాకుండా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నారని ఎస్సై స్పష్టం చేశారు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా హెల్మెట్ ధరించే అలవాటుపెంపొందించుకుంటేనేప్రమాదాలను తగ్గించగలమని అన్నారు ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక పోలీసులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు ప్రయాణికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం చివరలో హెల్మెట్ దరించి ప్రాణాలను కాపాడుకుందాం నినాదంతో చైతన్య పరిచారు.





# బిజెపి ఆధ్వర్యంలో బూత్ నిర్మాణ్ అభియాన్‌పై అవగాహన



వాస్తవం : చందుర్తి

భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు మొకిలే విజయందర్ అధ్యక్షతనబూత్ నిర్మాణ్ అభియాన్ పై బుధవారం అవగాహన కల్పించారు. చందుర్తి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలోబూత్ స్థాయే బీజేపీకి బలమైన పునాదని,ప్రతి నాయకుడు ముందుగా తమ తమ బూత్?లను పటిష్టం చేయాలని,పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు ముందుండాలని, బలమైన బూత్?లు బలమైన పార్టీని నిర్మిస్తాయి. కాబట్టి ప్రతి బూత్ కమిటీ సమగ్ర ఓటరు డేటా,నిరంతర ప్రచారం మరియు పోలింగ్ రోజుకు పూర్తి స్థాయి సంసిద్ధతను కలిగి ఉండాలని,సమన్వయం అత్యంత కీలకం.కార్యకలాపాలు,జిల్లా వ్యూహాన్ని సమర్థవంతంగా అనుసంధానించాలని, శక్తి కేంద్రాల ఇన్?చార్జీలు చురుకైన పర్యవేక్షణ, మద్దతు ద్వారా బూత్?లను బలోపేతం చేయాలని, ప్రతి స్థాయిలో సంస్థాగత ప్రణాళికలను క్రమశిక్షణతో అమలు చేయడం ఎన్నికల విజయాన్ని,రాజకీయ బలాన్ని నిర్ణయిస్తుందని,కార్యకర్తల అంకితభావమే పార్టీ విజయాలకు మూలాధారమని,ప్రతి వార్డు ప్రతి బూత్?లో బలమైన నిర్మాణం అవసరమని,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్,ప్రధాన కార్యదర్శులు పెరుక గంగరాజు, మర్రి మల్లేశం,సర్పంచ్ నరగుల గంగ స్వామి, కన్వీనర్ చినుముల హనుమయ్య చారి, సీనియర్ నాయకులు పత్తిపాక శ్రీనివాస్,చింతగుంట గంగాధర్, ఎగమంటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గాడికొప్పుల జీవన్, మట్కంమల్లేశం,లోకోజు సతీష్,భూత్ అధ్యక్షులు చింతగుంట సాగర్,చిర్రం తిరుపతి,కూతురు మహేందర్, పెరుక రంజిత్,గోస్కుల కమలాకర్, ఐతం వంశీ,తిరుపతి రెడ్డి,మనోహర్ రెడ్డి,రాజ్ కుమార్, తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు
# ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### వన్ టౌన్ ఎస్ ఐ మనోహర్

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి



అరైవ్-అలైవ్ కార్యక్రమం,జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా ఎస్ ఐ మనోహర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకుని,వాటిని కట్టుబాటుగా పాటిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనాల్లో సీటె బెల్ట్ వినియోగించాలి.వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రాణాపాయాలు,అధిక వేగం వల్ల జరిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డుపై ఉన్న సూచిక బోర్డుల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.జీబ్రా క్రాసింగ్ వినియోగం,రోడ్డును దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పాదచారుల భద్రత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు."రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మీమీ కుటుంబ సభ్యులను పాటించేలా చేయడం జీవితంలో అమలు చేయాలని,తమ కుటుంబ సభ్యులు మరియు మిత్రులకు కూడా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో
## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కల్పించారు .ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అరైవ్...అలైవ్ థీమ్ కార్యక్రమంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎసచవతీటీచ కె ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకి, అధ్యాపకులకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలను నడప రాదని, రోడ్డుమీద వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని పలు సూచనలు చేసినారు.

## జోగిపేట ఆస్పత్రి
## ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్



వాస్తవం : అందోల్

జోగిపేట ఏరియా వంద పడకల ఆస్పత్రిని వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ బుధవారంనాడు ఆకస్మిక తనిఖీ చేశారు. సమయానికి రాణి డాక్టర్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆసుపత్రిలో 22 మంది డాక్టర్లు ఉండగా కేవలం ఐదు మంది డాక్టర్లు విధుల్లోకి రావడం పై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డ్యూటీ రిజిస్టర్ లపై ఆయన ఆబ్సెంట్ వేసి వారిపై రిమార్కులు రాశారు. ఇలాగే విధుల్లోకి రాకుండా నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ వేటు తప్పదని ఆయన హెచ్చరించారు.

## రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా
# వాహనదారులకు అవగాహన




వాస్తవం : మంథని

జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా రామగుండం సిపి ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు అవగాహన సదస్సును మంథని ఎస్సై డేగ రమేష్ మంథని మండలంలోని గుంజపడుగు గ్రామంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి,ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రతి ఒక్క వాహనదారులు అవగాహన కలిగి ఉండాలని వాటిని పాటించినపుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని తెలియజేయడం జరిగింది.రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ సంభవించే మరణాలకు అతి వేగం,హెల్మెట్ ధరించక పో వడం,మద్యం సేవించి ఉండడం వల్ల జరుగుతున్నాయని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆటో డ్రైవర్స్,గ్రామ ప్రజలు, గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ హాజరైనారు.

# 2వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా గోలి మమత సంతోష్

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గోలి మమత సంతోష్ బరిలోకి దిగుతున్నారు. గత కొన్నేళ్లుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రజలతో మమేకమై, నిరుపేద కుటుంబాలకు పుస్తెమెట్టలు, క్రీడాకారులకు క్రీడా సామాగ్రి, నిరుపేద కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం, అన్నదాన కార్యక్రమములు నిర్వహిస్తూ నిరంతరం ప్రజాసేవలో ఉంటూ గోలి మమత సంతోష్ దంపతులు ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వీరు, ప్రజాసేవే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వార్డును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని, 2వ వార్డు ఓటర్లు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని గోలి మమత సంతోష్ కోరారు.



## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజశేఖర్

జైపూర్ : వాస్తవం




జైపూర్ మండల పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్సైగా రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. రామగుండం నుంచి బదిలీపై వచ్చిన ఆయన బుధవారం అధికారికంగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. నేర నియంత్రణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి పనుల కోసం స్టోన్ పరిశీలన

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా బుధవారం నిర్మాణానికి వినియోగించనున్న స్టోన్‌ను పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ ఎంఎస్ శంకర్, స్థపతి పి గణేశన్‌తో పాటు కాంట్రాక్టర్ జగన్ మోహన్ రెడ్డి బృందం పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోటప్పకొండ, బల్లికుర్వ ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి తీసుకురానున్న స్టోన్ నాణ్యతను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో చేపట్టే ఉద్దేశంతో ఈ స్టోన్ నమూనాలను ఐఐటి చెన్నైకు పంపించి నాణ్యత పరీక్షలు (టెస్టులు) నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.



# పంచాయతీ రాజ్ చట్టానికి అనుగుణంగా పరిపాలించాలి

**పారిశుధ్య పనులు, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**నూతన సర్పంచులకు శిక్షణ తరగతులు**

వాస్తవం: వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టానికి అనుగుణంగా పరిపాలించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల సర్పంచులకు వేములవాడ పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ బీఈడీ కళాశాలలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, బుధవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..నూతనంగా ఎన్నికైన సర్పంచులకు అభినందనలు తెలియజేశారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 1/3 కోరం ఉండేలా చూసుకోవాలని, ప్రతి ఏడాది ఆరు గ్రామసభలు నిర్వహించాలని, గత సమావేశం అంశాలు, తీర్మానాలు చర్చించాలని, ప్రస్తుత సమావేశంలో ప్లానింగ్, అమలుపై చర్చించాలని సూచించారు. మహిళల కోసం, వృద్ధులు, అనాథలు, ప్రకృతి విపత్తులు, అత్యవసర ఆరోగ్య సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నిధుల దుర్వినియోగం కాకుండా చూడాలని, ప్రతి అభివృద్ధి పనినీ గ్రామ పంచాయతీ తీర్మానం మేరకే చేయాలని స్పష్టం చేశారు. అన్ని రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు నిత్యం చేయించాలని, ఇండ్లు, వివిధ ప్రాంతాల్లో నీరు నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోని డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్లు వినియోగంలోకి తీసుకురావాలని, తడి, పొడి చెత్తను వాహనాల్లో సేకరించి, వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించాలని తడి చెత్తను సేంద్రియ ఎరువుగా తయారు చేయాలని సూచించారు. పొడి చెత్తను విక్రయించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను తగలబెట్టవద్దని స్పష్టం చేశారు. దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రతి వారంలో శుక్రవారం డ్రై డేగా పాటించాలని, ఇండ్లలో మొక్కల కుండీలు, కూలర్లు, వినియోగించిన కొబ్బరి బొండాల్లో నీరు నిలువ ఉండకుండా చూడాలని తెలిపారు. మంచినీటి సరఫరా పై దృష్టి సారించాలని, ప్రతి నెలా 1, 11, 21వ తేదీల్లో ట్యాంక్ ల్లో నీటిని తీసివేసి, బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయించాలని, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దగ్గరుండి చూడాలని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ఉన్న నీటి వనరులు చూసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నీటి సరఫరా, రానున్న రోజుల్లో నీటి సరఫరా ఏమి కావాలో ముందుగానే అంచనా వేయాలని పేర్కొన్నారు. దానికి అనుగుణంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్రామ బడ్జెట్ లో 10 శాతం మొక్కల పెంపకం, సంరక్షణకు తప్పనిసరిగా వాడాలని స్పష్టం చేశారు. వీధి దీపాల నిర్వహణను చూసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదాయ వనరుల కేటాయింపుతో పాటుగా స్థానిక ఆదాయ వనరులు చూసుకోవాలని సూచించారు. ఇంటి, ఇతర పన్నులు వసూలు చేయాలని, వివిధ దుకాణాలు కొనసాగించేవారికి లైసెన్సులు జారీ చేయాలని, ప్రతి నూతన గృహ నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వాలని తెలిపారు. వీటి ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించాలని పేర్కొన్నారు. లబ్ధిదారులతో పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి నూతన బిల్డింగ్ ఉండాలని, పెద్ద పెద్ద గ్రామ పంచాయతీలలో మహిళా సంఘాలకు భవనాలు నిర్మించుకునేందుకు రూ. 10 లక్షల నిధులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నుంచి మంజూరు అవుతాయని, మిగతా రూ. 10 లక్షలు గ్రామ పంచాయతీ లేదా మహిళా సంఘాల ఖాతాల నిధులు వినియోగించేలా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. హెల్త్ సబ్ సెంటర్లు, అంగన్వాడి భవనాలు తుది దశల్లో ఉంటే దృష్టిసారించి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ ఇతర పనులు పూర్తి చేయించాలని తెలిపారు. ఉత్తమ, వినూత్న, ఆదర్శ పాలన, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసే గ్రామ పంచాయతీ వివరాలు కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. సర్పంచులు ఉత్తమ పనితీరుతో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన పాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, వివిధ మండలాల ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.





# నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు సామాజిక బాధ్యత

**వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం**

వాస్తవం : వేములవాడ

రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బిగితే గ(ప్రతి బంక్ యజమానులు తమ బంక్‌లో నో హెల్మెట్ నో పెట్రోల్ ను అమలు చేయాలని ఆదేశాలతో వేములవాడ రూరల్ మండలం లోని పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్..నో పెట్రోల్ ని అమలు చేయాలని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం కోరారు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ..రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా మండలం లోని పెట్రోల్ బంక్ యజమానులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులకేనని తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, వాహన దారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకొని వాళ్ళ ప్రాణ







రక్షణ చేసుకునే విధంగా చేయుటకు ఈ నో హెల్మెట్ నో పెట్రోల్ విధానం ను ప్రతీ ఒక్క ప్రయాణికుడు విధిగా పాటించాలి అని కోరారు.

# పకడ్బందీగా వన్యప్రాణుల గణన



వాస్తవం : దౌల్తాబాద్

అఖిలభారత పులుల గణన 2026 లో భాగంగా దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి బీట్‌లో బుధవారం ఎఫ్‌బీవో సందీప్ కుమార్ వన్యప్రాణుల గణన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు నాలుగు కిలోమీటర్ల చొప్పున కాలినడకన ఏర్పాటు చేసిన వరుసలో జంతువుల ఆనవాళ్లు,పాదముద్రలు,ఆవాసాల స్థితిగతులను శాస్త్రీయంగా అంచనా వేయనున్నట్లు తెలిపారు.మన అటవీ పర్యావరణ ఆరోగ్యాన్ని సమతుల్యతను కాపాడుకోవడానికి ఈ సర్వే ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు అహ్మద్ హుస్సేన్,జహంగీర్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎస్ జిల్లా అధ్యక్షులుగా అక్కం శేఖర్

వాస్తవం : దౌల్తాబాద్



జిల్లాలోని ఆయా మండలాల్లో విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంఐఎస్ (మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం) జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోఆర్డినేటర్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.దౌల్తాబాద్ మండల వనరుల కేంద్రం సమగ్ర శిక్ష విద్య శాఖలో పని చేస్తున్న గొడుగుపల్లి గ్రామానికి చెం దిన అక్కం శేఖర్ ను ఎంఐఎస్ జిల్లా అధ్యక్షులుగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా బాబు,రజిత,ప్రధాన కార్యదర్శిగా తాడెం వెంకటేష్,కోశాధికారిగా బోయిని రాజశేఖర్,కార్యదర్శులుగా గణేష్,మహేష్,ప్రచార కార్యదర్శిగా పద్మ తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అక్కం శేఖర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష విద్యా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల పరిష్కారం కోసం ఐక్యమత్యంతో కృషి చేస్తానని తెలిపారు.

# బీఆర్ఎస్‌లో చేరిన ఆదిలాబాద్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్

**వాస్తవం:చెన్నూరు:** తెలంగాణభవన్‌లో బుధవారం పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల సుమన్ ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, ఆయన అనుచ రులు పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి కేటీఆర్ స్వాగతించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో స్కీములు మాయమై స్కాములు మాత్రమే మిగిలాయని దుయ్య బట్టారు. సింగరేణి స్వామ్ తెలంగాణ ప్రజల విశ్వా సానికి తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. నష్టాల్లో ఉన్న సింగరేణిని కేసీఆర్ పాలనలో లాభాల్లోకి తీసుకొచ్చామని, కార్మికులకు ఇచ్చిన 10 హామీల్లో తొమ్మిది అమలు చేశామని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ వచ్చాక కొత్త



నిబంధనల పేరుతో సింగరేణిని దోచుకుంటు న్నదని విమర్శించారు.

## పార్టీ విస్తరణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



వాస్తవం : రాజేంద్రనగర్

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ బిజెపి పార్టీ విస్తరణకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అత్తాపూర్ డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయాన్ని కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్ర నగర్ పార్టీ ఇన్చార్జి తోకల శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..నూతనంగా ఏర్పాటైన పార్టీ కార్యాలయాలను వేదికలుగా చేసుకొని పార్టీని మరింత విస్తరించాలని నాయకులకు సూచించారు.రాబోయే ఎన్నికలలో అత్తాపూర్ డివిజన్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని జోష్యం చెప్పారు.పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులు,లక్ష్యాలను ప్రతి ఇంటికి చేర్చడానికి నాయకులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత,వై.శ్రీధర్, కొమురయ్య,కాడెం సుధాకర్,డివిజన్ అధ్యక్షుడు సుల్గె వెంకటేష్,స్టార్ రాజు,వెంకట్ రెడ్డి,శశికాంత్ శర్మ, సొల్కర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,విజయ స్వామి, పలువురు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు చకచకా ఏర్పాట్లు

**మున్సిపల్ కమిషనర్ల బదిలీ**

**డివిజన్ల వారీగా ఫొటో ఓటరు జాబితా,**

**బ్యాలెట్ బాక్సుల సిద్ధం**

**సిబ్బందికి శిక్షణ**

**116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల నిర్వహణ**

**హైదరాబాద్, జనవరి 21 :**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం చకచకా ఏర్పాట్లు చేస్తున్న ది. ఈ నెల 24 లేదా 27వ తేదీన ఎన్నికల షెడ్యూల్, నోటి ఫికేషన్ ఒకేసారి జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఎస్ఈసీ కమిషనర్ రాణికుముదిని రోజు రెండు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్‌లు ఈ నెల 23వ తేదీతో ముగియనున్నాయి. దీంతో 24న షెడ్యూల్ జారీచేస్తారని ప్రచారం జరిగింది.అదేరోజు షెడ్యూల్ జారీ చేస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఎన్నికలు జరిగే నగరాలు, పట్టణాల్లో ఎలాంటి




అధికారిక కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుండదు. జనవరి 26న రిపబ్లిక్‌డే వేడుకల్లో సైతం మంత్రులు ప్రసంగించ డానికి అవకాశం ఉండదు. దీంతో 27న ఒకేసారి షెడ్యూల్, నోటిఫికేషన్ జారీ చేయాలని ఎస్ఈసీ భావిస్తున్నట్టు సమాచారం.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సర్వం సిద్ధంచేసింది. బుధవారం జిల్లా ల మున్సిపల్ కమిషనర్లను కూడా బదిలీ చేశారు. ఇప్పటికే డివిజన్ల వారీగా ఫొటో ఓటరు జాబితా, బ్యాలెట్ బ్యాక్సులను సిద్ధంచేశారు. మరోవైపు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. ఇంకో వైపు రాష్ట్రంలోని 116 మున్సి పాలిటీలు, ఏడు కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎస్ఈసీ కమిషనర్ రాణికుముదిని వరుసగా జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు నిర్వహిస్తున్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ

12వ వార్డు అభ్యర్థి బండ్లస్వామిని గెలిపించండి

ప్రజల తరపున పోరాడుతున్న సిపిఎం పార్టీ

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2026 ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఐదు వార్డుల్లో పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య తెలిపారు.మొదటి దఫాగా 12వ వార్డు అభ్యర్థిగా బండ్ల స్వామిని ప్రకటించడం జరిగింది అని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఎం పార్టీ గా ఇళ్ల స్థలాలు,సిసి రోడ్లు, మున్సిపల్ అనేక రకాల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. కార్మికులు,రైతులు,ఉద్యోగుల,మహిళల,సమస్యలపై పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మల్లన్నసాగర్ భూసేకరణ సమయంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి 15 రోజుల పాటు గ్రామాలలో పర్యటించి ప్రజలను చైతన్యం చేశారని అన్నారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, నష్టపరిహారం పెంచాలని ఆందోళన చేయడం జరిగిందని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు గ్రామాల ప్రజల కోసం 14 రోజులపాటు జైలు శిక్ష అనుభవించడం జరిగిందని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలందరికీ ప్యాకేజీలు ఇవ్వాలని, ఉపాధి కల్పించాలని, ఇల్లు, ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయాలని అనేక దఫాలుగా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజల తరపున పోరాడే సిపిఎం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. బండ్ల స్వామి కార్మికునిగా ఉద్యోగం నిర్వహించుకుంటూ ప్రజల కోసం గత 25 సంవత్సరాలుగా పేదలు, రైతుల పక్షాన పోరాటం నిర్వహించడం జరుగుతుందని 12వ వార్డులో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రంగారెడ్డి, హమ్మద్ బాయ్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరెకటికల ఆత్మీయ సభ విజయవంతం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

రాష్ట్ర ఆరెకటిక అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆరెకటికల ఆత్మీయ సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ఆరెకటిక కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సభకు రాష్ట్ర ఆరెకటిక అభివృద్ధి సంఘం అధ్యక్షులు భూంపల్లి అశోక్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ఆరెకటికల ప్రస్తుత స్థితిగతులు అత్యంత దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మేకల మండీలలో చిట్టీ విధానం పేరిట ఆరెకటికలను దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అమలులో ఉన్న విడిసి విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వ్యాపార నిమిత్తం వాహనాలలో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగితే, బాధిత కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రిజర్వేషన్ విధానంలో ఆరెకటికలకు అన్యాయం జరుగుతోందని, ప్రస్తుతం ఉన్న బీసీ–డీ నుంచి బీసీ–ఏ లోకి మార్చుతూ వెం టనే జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరెకటికలను గుర్తించి తక్షణమే జీవో అమలు చేసి న్యాయం చేయాలని భూంపల్లి అశోక్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆరెకటికల నూతన సర్పంచులు,వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాలకార్ శ్రీనివాస్ రాజకీయ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

## తిమ్మాపూర్ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు

వాస్తవం : జగదేవపూర్




జెడ్పీహెచ్ఎస్ తిమ్మాపూర్ పాఠశాలలో బుధవారం పాఠశాల పదవ తరగతి విద్యార్థులు వారి తల్లి తండ్రులు మరియు స్కూల్ టీచర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ పోసాన్ పల్లి రాజు హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ మాట్లాడారు విద్యార్థులు అందరూ 100% ఉత్తీర్ణత సాధించాలని కోరారు. పబ్లిక్ పరీక్షలకు కేవలం 50రోజులు మాత్రమే ఉంది కావున ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక బద్ధంగా చదవాలని తెలిపారు. పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో తల్లి తండ్రులు విద్యార్థులకు ఏ విధమైన పనులు చెప్పకుండా వారికి ఇంట్లో ఒక ప్రశాంతమైన వాతావరణ కలిగిన ప్రదేశాన్ని కేటాయించి వారి యొక్క చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు విద్యార్థులు ఈ 50 రోజులు సబ్జెక్టుల వారిగా సమయాన్ని వృధా చేయకుండా ప్రతి ఒక్కరు అత్యధిక మార్కులు సాధించే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్చవతీచం శ్రీనివాసు స్థానిక ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు పాఠశాల ఉపాధ్యాయులు విద్యా కమిటీ అధ్యక్షులు కొంత కృష్ణంరాజు ప్రధాన కార్యదర్శి దండు నవీన్ కొంతం కిష్టయ్య మహేష్ కొంతం రాజు శ్రీశైలం ఆగమల్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని శేరిపల్లి బందారం గ్రామపంచాయతీ మధిర గ్రామమైన నర్సంపేట ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను సర్పంచ్ పెరుమాండ్ల నర్సింలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భద్రత,విద్యార్థుల రక్షణే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. గ్రామాభివృద్ధిలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని మౌలిక సదుపాయాల అభివృద్ధి తోనే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, నాయకులు శ్రీశైలం, సత్యం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలం దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1996–97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 30 సంవత్సరాల తర్వాత మళ్లీ కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ పాత రోజులను గుర్తు చేసుకుంటూ మధుర జ్ఞాపకాలను నెమరువేశారు. ఒకప్పుడు చదువుకున్న తరగతి గదిలో మళ్లీ విద్యార్థుల్లా కూర్చుని, అప్పటి సరదా సంఘటనలు,అనుభవాలను ఒకరికొకరు పంచుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ పాఠశాల తమ జీవితాలకు పునాది వేసిందని, ఇక్కడ పొందిన విద్య, విలువలే తమ భవిష్యత్తుకు దారి చూపాయన్నారు.తమను విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు రంగారెడ్డి, లింగమూర్తి లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నర్ర రాజేందర్,జనగాం మల్లారెడ్డి,చిందం సుభాష్,భిక్షపతి,మహేష్,నర్సింలు,కర్నాకర్ రెడ్డి,లలిత,అనిత,స్వరూప,నాగమణి తదితరులు పాల్గొన్నారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను

వాస్తవం




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా

# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిపై హత్య కేసు నమోదు చేయాలి



**ఎమ్మార్పీఎస్, ఎం ఎస్పీ రాష్ట్ర నాయకులు**
**కందుకూరి సోమన్న మాదిగ**

**వాస్తవం : తిరుమలగిరి**

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న తిరుమలగిరిలో బహిరంగ సభ నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్పీ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న మాదిగ తెలిపారు.ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ వస్తున్నారని తెలిపారుఎమ్మార్పి ఎస్ కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున హాజరై సభను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.గత నవంబర్ 16వ తేదీన చిలుకూరు పోలీస్‌ల చిత్రహింసల వల్ల పోలీస్ కస్టడీలో మరణించిన కోదాడ పట్టణ కేంద్రానికి చెందిన కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన నాటి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి సర్వీస్ నుంచి తొలగించాలని,ఈ కేసులో సంబంధం ఉన్న పోలీస్ అధికారుల పైన, వివిధ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5వ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు మహాధర్నా కార్యక్రమం ఉందని తెలిపారు.మహాధర్నాకార్యక్రమ కార్యాచరణలో భాగంగా తిరుమలగిరి మండల పరిధిలోని గ్రామాలైన మామిడాల, జలాల్ పురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు కందుకూరు శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు పడిశాల ప్రశాంత్, దంతాలపల్లి యాకన్న, సోమన్న,రాజు,జలాల్ పురం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రబెల్లి శ్రీను,పులి వెంకన్న,కొమ్ము వెంకటేష్, నవీన్, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహాలకు కనీస వసతులు కల్పించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**ఇన్ని రోజులు అవస్థ పడుతున్న రామకృష్ణాపూర్ పట్టణవాసులకు**
**కనీస అవసరాలు తీర్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి**

**వాస్తవం : రామకృష్ణాపూర్ టౌన్**

క్యాతనపల్లి పట్టణములో స్వర్గస్తులు అయిన వారి కొరకై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మెరకు అవసరమగు శవ పేటికలు 2 అలా గే వీటిని తేదీ 22.01.2026 నుండి వాడుకలో ఉంచనైనది .కావున పట్టణములోని ప్రజలు వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా స్వర్గస్తులైనచో వారి యొక్క పార్థివ దేహాన్ని అంత్య క్రియలు జరుపు సమయము వరకు వారి యొక్క పార్థివ దేహాన్ని భద్రపరుచుటకై ఆ శవ పేటిక కొరకై కార్యాలయము నందు ఆర్. సునీల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ లేదా బి.సంతోష్ కుమార్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్‌ని సంప్రదించగలరు.ఇట్టి శవ పేటికల యొక్క రుసుము ఒక్క రోజుకి రూ1000/-చొప్పున చెల్లించవలసి ఉండును మరియు ఇట్టి శవ పేటికల కొరకై సంప్రదించవలసిన వారి యొక్క వివర ములు:1.ఆర్. సునీల్




కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ -9032 189923. బి.సంతోష్ కుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ -9848384948.ఇంటి నెంబర్లకు సంప్రదించవలసిందిగా కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

**ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలను**

# రీ షెడ్యూల్ చేయాలి

**టిపిటిఎఫ్ డిమాండ్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రాథమిక పాఠశాలల జనవరి నెల కాంప్లెక్స్ సమావేశాలను రీ షెడ్యూల్ చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మందాడి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఎడ్ల కృష్ణచైతన్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రాథమిక పాఠశాలల జనవరి నెలకు సంబంధించి కాంప్లెక్స్ సమావేశాలను ఈనెల 23 నుండి నిర్వహించుటకు పాఠశాల విద్యా డైరెక్టర్ ఆదేశించడం జరిగిందని,కానీ ఈనెల 26వ తేదీన నిర్వహించుకోబోయే గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి పాఠశాలలో ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుందని,ఈ సమయంలో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం ఉపాధ్యాయులకు ఇబ్బందిగా ఉంటుందని,అందువల్ల ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలను గణతంత్ర దినోత్సవం తర్వాతరీ షెడ్యూల్ చేయాలని కోరారు.

**రిపోర్టర్‌కి ఆర్థిక సాయం అందజేసిన**

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

**వాస్తవం : జూబ్లీహిల్స్**



గత 20 రోజులుగా గుండె పోటుతో బాధపడుతున్న విశాలాంధ్ర రిపోర్టర్ శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద రెస్ట్ తీసుకుంటున్న విషయం తెలుసుకొని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ బుధవారం వెంకటగిరి( జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని)లోని వారి నివాసానికి స్వయంగా వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వారికి ఆర్థిక సాయం అందజేసి,ధైర్యంగా ఉండాలని,మనోబలాన్ని కోల్పోవద్దని సూచించారు.. అనంతరం శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా తెలుసుకొని ప్రభుత్వపరంగా అవసరమైన అన్ని విధాలా ఆదుకుంటామని భరోసాఇచ్చారు.కష్టకాలంలో బాధితుల పక్కన నిలబడటం తమబాధ్యత అని,వారి కుటుంబ సభ్యులకు కూడా అండగా ఉంటామని తెలిపారు.

# సింగరేణి టెండర్లపై సిబిఐ దర్యాప్తు చేయాలి

## మిరియాల రాజిరెడ్డి డిమాండ్

**వాస్తవం : రామగిరి**

సింగరేణి టెండర్లలో జరిగిన దోపిడీ పై సీబీఐ దర్యాప్తు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజలకు ఉపాధినిస్తూ,రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముకగా నిలిచిన సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏటీఎంగా మార్చివేసిందని అన్నారు.సాక్షాత్తు సీఎం,డిప్యూటీ సీ.ఎం,మరో మంత్రి అనుయాయులకు నైనీ బ్లాకును కట్టబెట్టేందుకు చేసిన కుట్రలు బహిర్గతం అయ్యాయని, ఇందుకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పెట్టిన మీడియా సమావేశమే దానికి సాక్ష్యమని వెల్లడించారు.సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ అనే కొత్త విధానానికి తెరలేపి ఒరిస్సా లోని నైనీ బ్లాక్ గనులను సింగరేణినీ దోచుకునే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.గతంలో డీజిల్ సింగరేణి బల్క్ గా సప్లై చేసేది,ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడంతో మరింత దోపిడీ చేస్తున్నారు.గతంలో మైనస్ 20 టెండర్ కోట్ చేస్తే,కాంగ్రెస్ పెద్దలు ప్లస్ 10 కి పెంచి మరింత దోపిడి చేస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇప్పుడు వరకు టెండర్ల దోపిడి పై ఎందుకు స్పందించడం లేదు అన్నారు.కాంగ్రెస్ వచ్చిన రెండేండ్లలో సింగరేణి సంస్థను మొత్తంగా దోపిడి చేస్తున్నారు.కేసీఆర్ హయంలో సింగరేణి సంరక్షించబడిందని వెల్లడించారు.దోపిడితో సంబంధం ఉన్న ప్రతి అధికారిని,కాంగ్రెస్ పెద్దలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా లో పాల్గొన్న నాయకులు ఓసిపి 1 ఫిట్ సెక్రటరీ గిటకు శ్రీనివాస్,బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ భోగం పూర్ణాకర్,సెంట్రల్ కమిటీ నాయకులు బోయినపల్లి శ్రీకాంతరావు,అల్లం తిరుపతి,సి హెచ్ శ్రీనివాస్,ఇజ్జగిరి భూమయ్య,యం.శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూదరి సత్యనారాయణ గౌడ్,శంకేసి రవీందర్, మాదరబోయిన కుమార్ యాద వ్,వేగోళం శంకర్ గౌడ్,శంకర్ లాల్,కాపరబోయిన భాస్కర్,రచ్చపల్లి శ్రీనివాస్,యాకూబ్,దామర శ్రీనివాస్, ఓసిపి 2 నుండి సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్,



పాశం శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ కమిటీ నాయకులు దాసరి మల్లేష్,గండి శ్రీనివాస్,ఫిట్ సెక్రటరీ వేముల రవిశంకర్,అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ వీరగోని సంతోష్ గౌడ్, డివిజన్ పిట్ కమిటీ నాయకులు వేగోళపు శ్రీనివాసన్,సుదాటి సుగుణాకర్ రావు, రవీందర్,పిడుగు సురేష్,పూజారి కిరణ్ కుమార్, మహేష బండి రాజేష్,మాలో ఓత్ తిరుపతి,కొప్పుల సురేష్,వివి గౌడ్,ఫిట్ సెక్రటరీ,తిప్పారపు తేజ కుమార్ బ్రాంచ్ సెక్రటరీ,సతీష్

# తాటి కల్లు...ప్లాస్టిక్ ముల్లు

### సీసాలో 'మత్తు'...
### మనిషికి, మట్టికి 'ముప్పు'

**తుంగతుర్తి - వాస్తవం**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే తాటి చెట్టు నేడు ఒక ప్రమాదకరమైన మార్పుకు సూచికగా మారింది. తాటి చెట్లపై వేలాడుతున్న ప్లాస్టిక్ సీసాలు కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. 'సౌలభ్యం' పేరుతో పెరిగిన ప్లాస్టిక్ వినియోగం, జనాల నిర్లక్ష్యం.. అటు పర్యావరణానికే కాదు, ఇటు కల్లు తాగే వారి ఆరోగ్యానికి, కుమ్మరి వృత్తికి, అంతిమంగా అన్నం పెట్టే రైతన్నకు తీరని శాపంగా మారుతోంది.

#### కుండకు 'చిల్లు'.. కుమ్మరికి కన్నీళ్లు

ఈ ప్లాస్టిక్ సంస్కృతి వల్ల మొదటగా బలైంది గ్రామీణ చేతివృత్తులే. ముఖ్యంగా మట్టి కుండలు చేసే కుమ్మరి సోదరుల ఉపాధి దారుణంగా దెబ్బతింది. ఒకప్పుడు కల్లు సీజన్ లో వేల సంఖ్యలో లంకలు (మట్టి కుండలు) అమ్ముడుపోయేవి. కానీ, నేడు ఆ స్థానాన్ని ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలు ఆక్రమించడంతో కుమ్మరి చక్రం ఆగిపోయే పరిస్థితి వచ్చింది. “ప్లాస్టిక్ సీసాలు వచ్చాక మా మట్టి కుండలను ఎవరూ అడగట్లేదు. ప్రకృతిని నమ్ముకున్న మా బతుకులు ఇలా రోడ్డున పడ్డాయి,” అని కుమ్మరి వృత్తిదారులు కన్నీటిపర్యంతమవుతున్నారు.



తాటి చెట్టుకు మట్టి కుండలకు బదులుగా వేలాడుతున్న ప్లాస్టిక్ సీసాలు.తాటి చెట్టుకు మట్టి కుండలకు బదులుగా వేలాడుతున్న ప్లాస్టిక్ సీసాలు, పర్యావరణానికి పొంచి ఉన్న ముప్పు.

#### ఆరోగ్యంపై 'ప్లాస్టిక్' పంజా

తాటి కల్లు సహజమైన ఔషధ గుణాలు కలిగిన పానీయం. కానీ దాన్ని ప్లాస్టిక్ సీసాల్లో సేకరించడం వల్ల అది విషతుల్యంగా మారుతోందని కల్లు ప్రియులు భయపడుతున్నారు. కల్లులో ఉండే ఆమ్ల గుణం ప్లాస్టిక్ తో రసాయన చర్య జరిపి.. కంటికి కనిపించని ప్రమాదకర రసాయనాలు కల్లులో కలుస్తున్నాయి. “అమృతం లాంటి కల్లును ప్లాస్టిక్ విషంగా మారుస్తోంది. ఇది తాగిన తర్వాత అనారోగ్య సమస్యలు వస్తున్నాయి,” అని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

#### రైతుల ఆవేదన...
#### పొలాల్లో ప్లాస్టిక్ చిచ్చు

రైతుల ఆవేదన కేవలం తాటి చెట్ల నుంచి రాలే సీసాల గురించే కాదు.. సమాజంలో పెరిగిన విచ్చలవిడి ప్లాస్టిక్ సంస్కృతిపై వారు మండిపడుతున్నారు. నిత్యం మనం వాడి పారేస్తున్న ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిళ్లు, కూల్ డ్రింక్ సీసాలను జనం నిర్లక్ష్యంగా ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు.“గాలికి కొట్టుకొచ్చిన ప్లాస్టిక్ కవర్లు, సీసాలు మా పొలాల్లో, సాగునీటి కాలువల్లో పేరుకుపోతున్నాయి. నాగలి దున్నుతుంటే



మట్టికి బదులు ప్లాస్టికే పైకి లేస్తోంది. భూమి ఊపిరి ఆడక పంట దిగుబడి తగ్గుతోంది. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలను తిని మా పశువులు ప్రాణాలు విడుస్తున్నాయి. మీ నిర్లక్ష్యం మాకు, మా నేలకు ఉరితాడుగా మారుతోంది,” అని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల్లో మార్పు రావాలి. వాడి పారేసే సంస్కృతికి స్వస్తి పలకాలి. ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినతరం చేయడంతో పాటు, మట్టి కుండలను ప్రోత్సహించాలి. “తాటి పై కల్లు కింద కాలు ష్యం” అన్న దుస్థితిని మార్చి, “ఆరోగ్యకరమైన కల్లు.. పచ్చని పల్లెలు” అనే దిశగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

---

## గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకోవాలి

**- అలిరాజపేట సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్**



**వాస్తవం : జగదేవ్ పూర్**

గర్భిణీలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తప్పని సరిగా తీసుకోవాలని జగదేవ్ పూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ సూచించారు. గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పలువురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ఎల్లేష్ మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల గర్భస్థ శిషువులు ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీల సంక్షేమం కోసం సకాలంలో మరింత నాణ్యమైన ఆహారాన్ని అందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ క్రమంలో ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను గర్భిణీ స్త్రీలు అందరూ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రేణుక (టీచర్) సౌందర్య (హెల్పర్) కవిత( ఆశ వర్కర్ ), బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాపురెడ్డి అల్లిరాజుపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

---

## బదిలీపై వచ్చారు ..
# బాధ్యతలు చేపట్టారు

**మందమర్రి నూతన ఎస్సైగా జి.నరేష్, సీఐగా రమేష్ బాధ్యతల స్వీకరణ**

**వాస్తవం : మందమర్రి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి సాధారణ బదిలీల్లో భాగంగా మందమర్రి పట్టణ ఎస్సైగా నరేష్ సీఐగా రమేష్ అధికారికంగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై జి.నరేష్, సిఐ రమేష్ మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని ,ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే..చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాలను





అరికడతామని, దానితోపాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్కు పాల్పడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా చట్టం అయితే వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడినట్లయితే ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే ..డయల్ 100 నెంబర్కు ఫోన్ చేసి పోలీస్ సహాయాన్ని పొందాలని, ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని తెలిపారు. పట్టణంలో అదేవిధంగా.. రోడ్ యాక్సిడెంట్లను తమదైన పద్ధతిలో గత అను భవాలను నెమరేసుకుంటూ నివారిస్తానని తెలిపారు. ప్రజలందరికీ శాంతియుత వాతావరణాన్ని కల్పించడమే మా ధ్యేయం అన్నారు.

# అపన్న హస్తం కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన సర్పంచ్ 'రామ్ టెంకి శ్రీలత'**

**వాస్తవం : మందమర్రి:**



మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజ వర్గం మందమర్రి మండలంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, పార్లమెంటు సభ్యు లు వంశీకృష్ణ ఆదేశాల మేరకు చిర్రగుం ట గ్రామానికి చెందిన నిమ్మతి మల్లయ్య కి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మం జూ ౦ైన 25వేల రూపాయల చెక్కును బుధ వారం గ్రామ సర్పంచ్ రామటెంకి శ్రీల త చేతుల మీదుగా వారి కుటుంబ స భ్యులకు అందజేశారు. వివరాల్లోకి వెళి తే నిమ్మతి మల్లయ్య గత కొంతకా లం గా (గ్యాస్ట్రో) ఊపిరితిత్తుల వ్యాధితో ఇ బ్బంది పడుతూ.. పలు ఆస్పత్రులు తిరి గి వైద్యం కోసం చాలా డబ్బులు ఖర్చు చేసుకున్నారు. తన వద్ద ఉన్న డబ్బులు సరిపోక సీఎం రిలీఫ్ ఫండ్ కు అభ్య ర్థన చేసుకున్నారు. ఆ దరఖాస్తు పరి శీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం, వైద్య ఖర్చుల నిమిత్తం బుధవారం 25 వేల రూపాయల నగదు చెక్కును అం దించారు. ఈ కార్యక్రమంలో ..బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గండె రాంచందర్ ,మాజీ సర్పంచ్ కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు జనార్ధన్, తిరుపతి, సుధా కర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాలలో క్రీడా పోటీలు



**వాస్తవం : జగదేవపూర్**

జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో సంక్రాంతి పం డుగ సందర్భంగా గ్రామ క్రీడా కమిటి అధ్యక్షులు నర్సొళ్ల ఐలయ్య, ఉపాధ్యక్షులు తుమ్మ సంతోష్-మన్నె హేమంత్, ప్రధాన కార్యదర్శి బక్కోళ్ల మల్లేష్,ఆర్గనైజర్ బత్తిని ప్రవీణ్, కోశాధికారి ఎల్లోళ్ల నాగరాజు, కార్యదర్శి వీరబత్తిని అజయ్ గార్ల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరి గింది. ఈ పోటీల్లో విన్నర్ గా తుమ్మ సంతోష్ అండ్ టీం కప్ తో పాటు 5000ప్రైజ్ మనీ రన్నర్‌గా స్వామి అండ్ టీం కప్ తో పాటు 2500 ప్రైజ్‌మనీ గెల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దాతలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేతగా నిల్చిన తుమ్మ సంతోష్ అం డ్ టీం తమ ప్రైజ్‌మనీ నుండి గ్రామంలో అనారోగ్యం బారి న పడ్డ ఎర్రోళ్ల ఆనందికి ఒక నెలకు సరిపడే మందుల కో సం ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

# కాంగ్రెస్ సర్కార్‌ను బర్తరఫ్ చేయాలి

**మోసాన్ని కప్పి పుచ్చుకునేందుకే హరీష్‌రావుకు నోటీసులు**

**టీబీజికేఎస్,బీఆర్ఎస్ సంయుక్తంగా పోరాటం చేస్తం**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**వాస్తవం:రామగిరి**



బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే కా ంగ్రెస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసేలా కా ర్యాచరణ చేపట్టాలని మంథని మాజీ ఎ మ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశా రు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సింగరేణి టెండర్లలో సైట్ విజిట్ నిబంధన పేరు తో కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణా నికి పాల్పడి సింగరేణిని కొల్లగొడుతున్న కాంగ్రెస్ నేతల అవినీతిని ఎండగడుతూ ఆర్జీ -3 జీ.ఎం కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తో కలిసి ఆయన పా ల్గొన్నారు. అనంతరం ఆర్జీ 3 జీ.ఎంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈనాడు ప్ర భుత్వం టెండర్లు రద్దు చేసిందంటే అం దులో మోసం ఉందని నిర్ధారణ అయిం దని,ఇక విచారణ అవసరంలేదన్నారు. టెండర్ల విషయంలో జరిగిన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు మాజీమంత్రి హరీ ష్‌రావుకు నోటీసులు ఇచ్చి విచారణ పే రుతో మభ్యపెట్టే ప్రయత్నాలను, కాం గ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌ను యావత్ ప్రజ లు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీ అని ప్రజల కోసమే పార్టీ ఉంటుం దనే విషయాన్ని గుర్తించాలన్నా రు. హరీ ష్‌రావుకు నోటీసులు ఇస్తే జంకి పోతా రని అనుకుంటున్నారేమో కానీ బీఆర్ఎ స్ శ్రేణులు ఉవ్వెత్తున ఎగిసిపడి ఈ సిం గరేణి సంస్థను కాపాడుకుంటున్నారు. తెలంగాణ ఆవిర్భావంలో సింగరేణిది సింహ భాగం ఉందని ప్రజల అర్థం చేసుకున్నారని,వేల కోట్లు సంపాదించు కున్న విషయం ప్రజలకు తెలుసునని ఇక దోపిడికి పాల్పడితే ఉపేక్షించమ న్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలు కూలు స్తం,గద్దెలను కూల్చివేస్తం పార్టీశ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తమంటూ రేవం త్‌రెడ్డి పిచ్చికూతలు కూస్తే ఎవరు భయ పడరన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడ చెదలు అయిన తెలుగుదేశం పార్టీ ని మళ్లీ తీసుకురావాలని దావోస్‌లో గు రుశిష్యుల కార్యాచరణ కుట్రలను యువ త గమనిస్తూనే ఉన్నారన్నారు. టీబీజీకే ఎస్,బీఆర్ఎస్ సంయుక్తంగా పోరాటం చేసి సంస్థను కాపాడుకుంటామని,ఇప్పు టికే సింగరేణి కార్మికులకు అనేక ఆశ లు ఆరు గ్యారెంటీల పేరుతోమోసం చే శారన్నారు. సింగరేణి డబ్బులను దుబారా ఖర్చులకు వెచ్చిస్తే ఉపేక్షించేది లేద ని, సైట్ విజిట్‌ద్వారా వేల కోట్లు కొల్ల గొ ట్టాలనే కుట్రను వీడాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు.

**మహిళలను మహా రాణులను చేయడమే**

# కాంగ్రెస్ లక్ష్యం

**మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు**



**వాస్తవం : అందోల్**

మహిళా మణులను మహారాణులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని దానికోసం మహిళలకు ఎన్నో ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టిందని అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. బుధవారం నా డు ఆయన పట్టణంలోని 17వ వార్డులో మహిళలకు ఇంది రమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వపరంగా మహిళల కోసం ఇప్పుడు ఆరు గ్యారెంటీ ల పథకాలు నడుస్తున్నాయని మంత్రి చేతుల మీదు గా లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశామ న్నారు. వారికోసం భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తుందన్నా రు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అరిగే కృష్ణ, రాములు వార్డు పెద్దలు పాల్గొన్నారు.



## ఆలయ ఉద్యోగ సంఘం నాయకులు పీచర రంగారావు మృతి పట్ల సంతాపం

**వాస్తవం : వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధి లో విధులు నిర్వహిస్తు డిప్యుటేషన్ పై తాడ్బండ్ ఆంజనేయ స్వామి దేవస్థానానికి బదిలీ అయిన పీచర రంగారావు అనా రోగ్యంతో మృతి చెందారు. రంగారావు మృతి ఆలయ ఉద్యో గుల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ సందర్భంగా వేము లవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల తరపు న మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలి యజేశారు.

# మహిళల, బాలల విద్య చట్టంపై అవగాహన

**వాస్తవం : సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి నీరజ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి పి లక్ష్మణ చారి సూచనలతో బుధవారం ఆవునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవి వాహాల నిషేధం, వివిధ బాలల చటా ్టలు, విద్యా హక్కు చట్టం, చట్టం ఇతర చట్టాల గురించి న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా రాజన్న సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస రావు మా




ట్లాడుతూ ....బాలల హక్కులు వారికి అవసరమైన వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా బాల బాలికలపై జరుగుతున్న వివిధ ఆకృత్యాల పట్ల సైబర్ నేరాల పట్ల ఉపాధ్యాయులు అవగాహన కల్పిం చి వారిని నేరాలకు బాధితులు కాకుం డా చూడాలని కోరారు. నేరాలు జరిగి నప్పుడు సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆడెపు వేణు, తవుటు మధుసూదన్, బి బాల య్య ,రాజు, ఇంచార్జి ప్రధానోపాధ్యా యురాలు విశారద, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్ ఆర్ పి విక్రమ్, న్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్ను పడింది

**గెలుపు కోసం ఆరాటం**
**ఏప్రిల్‌తోనే బల్దియా పాలకవర్గం**
**తెరపైకి వారసుల ప్రవేశం**
**'హాట్' టాపిక్‌గా రాజకీయం**

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**

పీఠంపై కన్నేశారు.. అయితే ముందుగా కార్పొరేటర్‌గా గెలిచేందుకు ఆరాటపడుతున్నారు. ఏప్రిల్ నెలతో బల్దియా పాలక వర్గం ముగిసిపోతుంది. ఈ నేపథ్యంలో కొందరు సీనియర్లు తమ వారసులను రాజకీయ రంగప్రవేశం చేయించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఇందులో పలు హోదాల్లో ఉన్న సీనియర్ నేతలు చక్రం తిప్పేందుకు సిద్ధమవుతున్నారు. నాటి వరంగల్ పట్టణం నేడు మహా నగర పాలక సంస్థ (కార్పొరేషన్) కావడంతో వరంగల్ అధునాతన పద్ధతులతో అభివృద్ధి చెందుతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పిలువబడే వరంగల్ బల్దియా ఎన్నికలు... సాధారణ ఎన్నికలను తలపించే విధంగా ఉంటాయని మేయర్ పీఠం (కుర్చీ)పై కూర్చునే వ్యక్తి తమ వారసులై ఉండాలని ఆశిస్తున్నారు. ప్రస్తుతం ఈ విషయం నగరంలో రాజకీయ వేడిని పుట్టిస్తోంది. కార్పొరేషన్ ఎన్నికలపై తీవ్ర చర్చ సాగుతోంది. ఎవరికి వారు ఎన్నికల హడావుడిలో నిమగ్నమయ్యారు. ప్రజలతో ముఖ పరిచయం ఉన్నవాళ్లు, అసలే పరిచయం లేనివారు కూడా నేనూ ఎన్నికల బరిలో ఉంటానంటే నేను కూడా ఉంటానంటూ ధీమా వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రాజకీయ ఉద్దండుల వారసులకు కొందరు సీనియర్ నేతలు రాజకీయ రంగు పులుముతూ "ఇదిగో వీళ్ళే ఆ అభ్యర్థులు" అని ప్రకటించేందుకు ఉవ్విళ్లూరుతున్నారనే ప్రచారం జరుగుతోంది. 66 డివిజన్లతో కొనసాగుతున్న వరంగల్ బల్దియాకు ప్రస్తుతం గుండు సుధారాణి మేయర్‌గా కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి మేయర్‌గా ఎన్నికైన ఆమె తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ , బీఆర్ఎస్, మిగతా పార్టీల తోపాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి చాంతాడంతా జాబితా ఉండే అవకాశం ఉందనిసర్వత్రా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం మీద అందరి కళ్ళు 'రాజాకుర్చీ' పైనే ఉంది. అనుకున్నది సాధించడం కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు వెనకాడని పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో కార్పొరేషన్ ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టిన వారు రాబోయే బల్దియా ఎన్నికల్లో కూడా అంతకంటే ఎక్కువ ఖర్చుపెట్టేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ముందస్తుగా కుల, మహిళా గ్రూపు,యువజన సంఘాలు ప్రతినిధులతో చీకటి సమావేశాలు ఏర్పాటు చేసి ఒప్పందాలు చేసుకోడానికి కుయుక్తులు పన్నుతున్నట్లు సమాచారం. రాజకీయ అనుభవం కలిగిన కొందరు వారసులను మేయర్ కుర్చీపై కూర్చోబెట్టడం కోసం వాళ్ళ రాజకీయ అరంగేట్రం చేయిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ టికెట్టు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలతో సంబంధాలు మెరుగు పరచుకోవడం కోసం నానా తంటాలు పడుతున్నారు. తమ గాడ్ ఫాదర్లను కలిసి మనసులోని కోరికలు, ఆవేదనను చెప్పుకొంటున్నట్లు తెలిసింది. పార్టీ టికెట్టుతో పోటీ చేస్తే సదరు అభ్యర్థికి గుర్తింపు ఉంటుందని, పార్టీ టికెట్ లభిస్తే అభ్యర్థిని ఎలాగోలా గెలిపించుకుంటామని సీనియర్లు కొంత మంది తమగోడు వెళ్లబోసుకుంటున్నట్లు సమాచారం. మొత్తానికి 'మేయర్' సీటు ప్రాధాన్యత సంతరించుకుంది.

GWMC
GREATER WARANGAL MUNICIPAL CORPORATION
వరంగల్ మహా నగర పాలక సంస్థ

## ఘనంగా మార్కండేయ జయంతి

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మార్కండేయ జయంతి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గోంగళ్ల ఆనందయ్య, ఉమాశంకర్ స్వాములు స్వామివారికి స్వస్తి పుణ్యావచనం, అష్ట దిక్పాలకుల పూజ, నవగ్రహారాధన పూజ, గౌరి పూజ, మార్కండేయ అష్టోత్తరం, రుద్రాభిషేకం, బ్రహ్మకలశ పూజ, రుద్రహోమం, పూర్ణాహుతి, ఆశీర్వచన పూజతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహిళలు మంగళ హారతులతో స్వామివారి చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల గుండా శోభా యాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్సంగ సాధన అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ రాహుల్ రెడ్డి, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వ నం రమేష్, ఉపాధ్యక్షులు గాజుల దేవ దాస్, సుంకి భాస్కర్, ప్రధాన కార్యదర్శి రాపెల్లి అంబదాస్, సర్పంచ్ ఎలగందుల నర్సింహులు, ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, పద్మశాలి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా ప్యానెల్ టీమ్



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో జిల్లా ప్యానెల్ టీమ్ బుధవారం సందర్శించి అన్ని తరగతులను పరిశీలించి విద్యార్థుల కనీస అభ్యసన స్థాయిలను పరీక్షించారు పాఠశాలలోని మౌళిక వసతులను పరిశీలించారు. అందరు ఉపాధ్యాయులు భోదనోపకరణాలు వినియోగిస్తు పాఠాలు భోదిస్తున్నారని, వర్క్ షీట్స్ వినియోగిస్తూ పిల్లలతో ప్రాక్టీస్ చేయిస్తున్నారని,పాఠశాల పరిశుభ్రత పరిసరాలు భాగున్నాయని, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహిస్తున్నారని,చదువులో వెనుకబడిన విద్యార్థులకు రెమే డియల్ పరీక్షలు నిర్వహిస్తున్నారని, లెస్సన్ ప్లాన్ , హ్యాండ్ బుక్ వినియోగిస్తూ ప్రత్యక్ష భోధన చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ , పాఠశాల ఉపాధ్యాయులను జలందర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ పిలు కనుకయ్య, స్వరాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు మేకల పద్మ, నాతరి నాగమణి,చింతల హరిప్రియ,నవ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

**జైపూర్ : వాస్తవం:**



జైపూర్ మండల కేంద్రంలో పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి జీవితం, ఆయన బోధనలు సమాజానికి అందించిన సేవలను వక్తలు వివరించారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, మార్కండేయ మహర్షి ధర్మ నిష్ఠ, త్యాగం, సేవాభావం పద్మశాలి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. ఇటువంటి జయంతి వేడుకల ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో జైపూర్ వార్డు సభ్యులు మంతెన నరేష్, సంఘము గౌరవ అధ్యక్షులు కర్నె భూమన్న దేవయ్యతో పాటు పద్మశాలి సంఘ సభ్యులుడాక్టర్ శంకర్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వాస్తవం



# సింగరేణిలో కాంగ్రెస్ భారీ దోపిడీ

**తేలుకుట్టిన దొంగల్లా మంత్రులు.. ఒకో మంత్రి ఒకో దేశం పరార్**

**రేవంతే అసలు దోషి.. సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాల్సిందే : కేటీఆర్**

**ఆయన నోరు తెరిచి సమాధానం చెప్పాలె**

**కాంగ్రెస్, బీజేపీ రెండూ ఢిల్లీ పార్టీలే**

**సంచులు మోసేదొకరు.. చెప్పులు మోసేదొకరు**

**ఢిల్లీకి మూటలు మోసేటోళ్లు మనకు వద్దు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్**



**హైదరాబాద్:** సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని స్థాయిలో భారీ దోపిడీ జరుగుతున్నదని, ఈ దోపిడీపై సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు డిమాండ్ చేశారు. సింగరేణి అంశమే కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెడుతున్నదని పేర్కొన్నారు. దీనిపై మొత్తం మంత్రులు తేలు కుట్టిన దొంగల్లా కనీసం మాట్లాడటం లేదని, ఒకో మంత్రి ఒకో దేశం పారిపోయారని ఎద్దేవా చేశారు. ఈ స్కామ్ యటపడగానే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార ఒకరిని మించి ఒకరు నటించారని, వారి మాటలు మోసాలు స్కామ్‌ను దాచి ఉంచలేవని స్పష్టంచేశారు. తెలంగాణభవన్‌లో బుధవారం కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో స్కీములు మాయమై సాములు మాత్రమే మిగిలాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో 'సైట్ విజిట్ సర్టిఫికెట్ ' అనే కొత్త నిబంధన తీసుకొచ్చి టెండర్లను కట్టడి చేసిందని కేటీఆర్ విమర్శించారు. గతంలో దేశంలో ఎకడున్న కాంట్రాక్టర్ అయినా ఈ–టెండర్ ద్వారా పోటీ పడే అవకాశం ఉండగా, ఇప్పుడు తప్పనిసరిగా సైట్‌కు వచ్చి సర్టిఫికెట్ తీసుకోవాల్సిందేనని చెప్పి అవినీతికి తలుపులు తెరిచారని ఆరోపించారు. దీనిద్వారా ఎవరు టెండర్ వేయాలి, ఎవరు వేయకూడదో ముందే నిర్ణయించే వ్యవస్థ ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ కారణంగా మొదటి పెద్ద కాంట్రాక్ట్ ముఖ్యమంత్రి బావమరిది సృజన్‌రెడ్డి కంపెనీకే దకిందని, రూ.250 కోట్ల కాంట్రాక్ట్ అందుకున్నారని ఆరోపించారు.ఒడిశాలోని నైని కోల్‌బ్లాక్ వాటాల విషయంలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి మధ్య విభేదాలు బయటపడ్డాయని, ఒకరిపై ఒకరు మీడియా ద్వారా ఆరోపణలు చేసుకున్నారని చెప్పారు.

## గనుల శాఖ మంత్రి నువ్వే కదా విచారణకు ఆదేశించు

**మహేశ్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్, జనవరి 21 :**

'గనుల శాఖ మంత్రి నువ్వే కదా. సింగరేణి నైని కోల్‌బ్లాక్ టెండర్ల వ్యవహారంపై చర్చలకు రావాలని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. ఈ మేరకు కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై బుధ వారం గాంధీభవన్‌లో మహేశ్ కుమార్ స్పందించారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రతిపక్ష నేతల మాదిరిగా ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన వాటితో పాటు పదేండ్లలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# అవినీతి, అక్రమాలకు కేంద్రంగా సింగరేణి

**అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరగాలి**

**బంగారుబాతులా కాంగ్రెస్ వాడుతోంది**

**టెండర్లు రద్దు చేయడమంటే సింగరేణికి అన్యాయం చేసినట్లే**

**రాజకీయ జోక్యంతో సింగరేణిని సమస్యల్లోకి నెట్టివేశారు**

**సింగరేణి ఉద్యోగుల చెమట, రక్తాన్ని దోచుకుంటున్నారు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్:** తెలంగాణకు గుండెలాంటి సింగరేణి.. ఇప్పుడు అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిని బంగారుబాతులా కాంగ్రెస్ వాడుతోందన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలకు బొగ్గు అందించాలని.. కేంద్రం నైనీ కోల్ బ్లాక్‌ను కేటాయించిందని, కోల్ బ్లాక్‌కు కేంద్రం అన్ని అనుమతులు ఇచ్చిందని స్పష్టం చేశారు. అయితే, టెండర్లు పూర్తి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నాన్చుతోందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. టెండర్లు రద్దు చేయడమంటే సింగరేణికి అన్యాయం చేసినట్లేనన్నారు.సైట్ విజిట్‌కు.. సింగరేణి సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన పెట్టారని, అయితే సైట్ విజిట్ అనేది సెల్ఫ్ సర్టిఫికేషన్ నిబంధనని పేర్కొన్నారు. కానీ.. సింగరేణి సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన పెట్టడమేంటి అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. నచ్చిన వారికి నైనీ కోల్ బ్లాక్ ఇవ్వాలని చూస్తున్నారన్నారు. గతంలో బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ సింగరేణిని వాడుకుంటున్నాయని, లాభాల బాటలో ఉన్న సింగరేణిని సమస్యల నిలయంగా మార్చారని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. నచ్చిన వారికి విజిట్ సర్టిఫికెట్లు ఇస్తున్నారని, సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చేశారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. సింగరేణిలో కేంద్రం వాటా 49%.. కానీ పెత్తనం రాష్ట్రానిదని విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వానికి ఏ రకమైన అధికారం లేదని, ఏడుగురు డైరెక్టర్లలో కేంద్రం నుంచి ఇద్దరే ఉంటారని తెలిపారు. సీఎండీ నియామకం కూడా రాష్ట ప్రభుత్వం చేతిలో ఉందన్నారు. కేసీఆర్ హయాంలో ఆడిందే ఆటగా కొనసాగిందని, రాజకీయ జోక్యంతో సింగరేణిని సమస్యల్లోకి నెట్టివేశారని ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల చెమట, రక్తాన్ని దోచుకుంటున్నారని అన్నారు. ఈ విషయంపై సీబీఐ విచారణ జరపాలంటున్నారని అయితే అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కూడా కావాలని తెలిపారు. ఈ వివాదంలోకి అనవసరంగా తనను లాగుతున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ సింగరేణిని విధ్వంసం చేస్తున్నాయన్నారు. అక్రమ లావాదేవీలు, తెరవెనుక ఒప్పందాలు.. సింగరేణి భవిష్యత్‌ను ప్రమాదంలో పడేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రుల మధ్య వాటాల వివాదంతోనే.. సింగరేణి వ్యవహారం వెలుగులోకి వచ్చిందన్నారు. గతంలో తాడిచర్ల కోల్ బ్లాక్‌ను కేంద్రం జెన్‌కోకు కేటాయించిందని, మైనింగ్ చేస్తామని సింగరేణి ముందుకొస్తే బీఆర్ఎస్ బెదిరించిందన్నారు. తాము మైనింగ్ చేయబోమని బలవంతంగా లేఖ ఇప్పించిందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రైవేట్ సంస్థలకు వెళ్లేలా నాడు బీఆర్ఎస్ వ్యవహరించిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పంథా కొనసాగిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణిని పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు. సింగరేణి అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.



**రూ.47 వేలకోట్ల బకాయిలు ఎప్పుడిస్తారు?**

నైనీ కోల్ బ్లాక్ విషయంలోనే కాకుండా.. పూర్తిస్థాయి దర్యాప్తు జరగాలని కిషన్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే సీబీఐ దర్యాప్తుపై కేంద్రం పరిశీలిస్తుందన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం రూ.47 వేలకోట్ల బకాయిలు చెల్లించాలని, ఆ బకాయిలు ఎప్పుడిస్తారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి బొగ్గ క్వాలిటీ తగ్గిపోయిందన్నారు. సింగరేణి బొగ్గను చాలా రాష్ట్రాలు వద్దంటున్నాయని, సింగరేణి సంస్థ ఉనికే ప్రమాదకర స్థాయికి చేరిందన్నారు. సింగరేణి భూముల్లో అనేక ఆక్రమణలు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే చర్యలకు కేంద్రం సిద్ధంగా ఉందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.